## ఆలయాల అభివృద్ధికి కృషి

- రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్



సుందరగిరి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న మంత్రి పొన్నం

చిగురుమామిడి, మే 16: తెలంగాణ ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నదని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. మండలంలోని సుందరగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో శుక్రవారం మంత్రి పొన్నం పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ, సుందరగిరి ఆలయ అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు. సుందరగిరి ఆలయ గుట్టపైకి రహదారి ఏర్పాటు చేస్తామని, ఆలయంలో వర్షానికి భక్తులు ఇబ్బంది పడకుండా సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం బ్రహ్మోత్సవాల్లో భాగంగా వేంకటేశ్వర స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించారు. రథోత్సవంలో గ్రామస్తులతో కలిసి మంత్రి పాల్గొన్నారు. మంత్రి వెంట సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, మాజీ జడ్పీటీసీ గీకురు రవీందర్, మాజీ సర్పంచ్ శ్రీ మూర్తి రమేశ్, మాజీ ఎంపీటీసీ ఓరుగంటి భారతీదేవి, ఆలయ ఈవో రాజ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ బూట్ల కవిత, పాలకవర్గ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## గోవధను నిర్మూలించాలని వినతి

హుజూరాబాద్ టౌన్, మే 16: హుజూరాబాద్ మండల పరిధిలో గోవులను వధించే వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని, చట్ట విరుద్ధంగా కొనసాగిస్తున్న గోవధ శాలలను తక్షణం మూసివేయాలని విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శుక్రవారం హుజూరాబాద్ తహసీల్దార్‌కు, టౌన్ సీఐకి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షుడు కళ్లెం సుధాకర్ రావు, మండలాధ్యక్షుడు కంకణాల రమేశ్ రెడ్డి, హుజూరాబాద్ టౌన్ సెక్రటరీ కనకం శ్రీనివాస్, కార్యకర్తలు మధుకర్ రెడ్డి, ప్రవీణ్, రమణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## వివాహ వేడుకల్లో ప్రముఖులు

'నమస్తే తెలంగాణ' దినపత్రిక కరీంనగర్ యూనిట్ బ్రాంచ్ మేనేజర్, బ్యూరో ఇన్‌చార్జి కడపత్రి ప్రకాశ్‌రావు కూతురు వివాహం శుక్రవారం రామడుగు మండలం దేశ్‌రాజ్‌పల్లి ఎక్స్‌రోడ్ వద్ద వసుధ కన్వెన్షన్‌లో ఘనంగా జరిగింది. మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, బీఆర్‌ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనర్సింహారావు, జగిత్యాల మాజీ జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, కరీంనగర్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షులు జీవీ రామకృష్ణారావు, కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, తోట ఆగయ్య, బీఆర్‌ఎస్ నాయకులు చల్ల హరిశంకర్, రవీందర్ రెడ్డి, తదితరులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. – రామడుగు, మే 16

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి



ట్రైనింగ్ పొందుతున్న మహిళలతో ఎమ్మెల్యే కవ్వంపల్లి

తిమ్మాపూర్, మే16: మండలంలోని ఎల్‌ఎండీ కాలనీలో గల మహిళా ప్రాంగణంలో కొద్ది రోజులుగా నిర్వహిస్తున్న ఎలక్ట్రిక్ ఆటో డ్రైవింగ్ ట్రైనింగ్, టైలరింగ్, బ్యూటీషియన్ కోర్సుల్లో పలువురు మహిళలు శిక్షణ పొందుతుండగా, శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆయన సతీమణి డాక్టర్ అనురాధతో కలిసి సందర్శించారు. మహిళలతో మాట్లాడారు. మహిళలు ఒకరిపై ఆధారపడకుండా సొంత ఉపాధి మార్గాలు ఎంచుకొని ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రాంగణ మేనేజర్ సుధారాణి, ట్రైనర్స్, తదితరులు పాల్గొన్నారు.

### క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ ఆవిష్కరణ

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలనే ఉద్దేశంతో 'మత్తు వదలరా మిత్రమా' పేరుతో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎల్‌ఎండీ జిల్లా పరిషత్ పాఠశాలలో ఈ నెల 20న నిర్వహించనున్న క్రికెట్ టోర్నమెంట్‌కు సంబంధించిన పోస్టర్‌ను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. నియోజకవర్గ స్థాయిలో నిర్వహించే టోర్నమెంట్‌కు ప్రథమ, ద్వితీయ బహుమతులు అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో టోర్నీ నిర్వాహకులు తాళ్లపల్లి శ్రీకాంత్, తృప్తి అరవింద్, ఎలుకపల్లి సిద్ధార్థ్, మకర సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ముకరంపుర, మే 16: కొత్త లైన్, డీటీఆర్, విద్యుత్ తీగల కింద ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు పనులు చేపడుతున్నందున శనివారం నగరంతో పాటు కొత్తపల్లిలోని పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు టౌన్–2, కరీంనగర్ రూరల్ ఏడీఈలు లావణ్య, రఘువీర్వేరు ప్రకటనల్లో పేర్కొన్నారు. ఉదయం 9నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు కొత్తపల్లి(హెచ్), ఉదయం 9నుంచి11గంటల వరకు ఐబీ రస్తా, మానేరు హోటల్, సర్కస్ గ్రౌండ్, పద్మనాయక కల్యాణ మండపం ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

వీణవంక, మే 16: బేతిగల్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల దృష్ట్యా శనివారం విద్యుత్ అంతరాయం ఏర్పడనున్నట్లు ఏఈ సురేశ్వరాచారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బేతిగల్, వల్భాపూర్ గ్రామాల్లో సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు కరెంట్ ఉండదని తెలిపారు. వినియోగదారులు గమనించి, సహకరించాలని కోరారు.

## బస్టాండ్ అవుట్ పోస్ట్ తనిఖీ చేసిన సీపీ



బస్టాండ్‌లో సీసీ కెమెరాల పనితీరును పరిశీలిస్తున్న సీపీ

కరీంనగర్, మే 16 (నమస్తే తెలంగాణ): కరీంనగర్ బస్టాండులోని ప్రజల భద్రత కోసం ఏర్పాటు చేసిన పోలీస్ అవుట్ పోస్ట్‌ను శుక్రవారం పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బందితో మాట్లాడి వారి పని తీరును అడిగి తెలుసుకున్నారు. బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. అవుట్ పోస్ట్‌లోని సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సూచించారు. అనంతరం అవుట్ పోస్ట్ రికార్డులను పరిశీలించిన కమిషనర్, బస్టాండ్ ఆవరణలో నిరంతరం ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. ప్రజల భద్రతకు పెద్దపీట వేయాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా నిఘా ఉంచాలని సిబ్బందికి సూచించారు.

**CAUTION NOTICE**

The public are hereby general informed that my client, Smt. Kolanu Tanuja @ Vanaja, W/o.Venkatram Reddy, Sri Kolanu Yakender Reddy S/o.Ram Reddy & Smt. Kolanu @ Madireddy Vanaja W/o.Late Kondal Reddy, Resident of Valbapur Village, Veenavanka Mandal, Karimnagar District filed against the my claints by Smt Vangala Vani and another her GPA Holder Smt Pathi Vijayalakshmi R/o.Jammikunta Mandal and revenue of Karimnagar District now Hunter Road, Hanamakonda, Warangal District . the suit schedule of the property boundaries for admeasuring 4840 sq.yards (Ac.1-00 Guntas) in sy.no.281/4 situated at Keshavapoor shivar H/o. Jammikunta village and mandal, Karimnagar District, now Jammikunta Municipality the boundaries as East - 25 feet wide road; West: 40 Feet wide road; North : Nandini Cotton Mill; South: SRSP Canal, filed a Civil Suit before the Judge Family Court-Cum-IV Additional District and Sessions Judge, at Karimnagar decree and Judgment on dt.30.10.2023 vide OS No.42 of 2013, against the same my claints have preferred appeal before Hon'ble High Court AS.No.84 of 2024 the same was pending and obtained interim orders for "in the meantime, both the parties are directed to maintain status-quo that exists as on day in respect of the subject property order dt.19.02.2024 but, some of the unknown persons are trespassing the schedule property as such the cautioning to general public in respect of the property belongs to absolute owners of my client with malafide intentionally trying to create an nuisance for above respected properties and also trying to deprive the right of ownership of the property by disturbing the boundaries as my clients are reserve for right for take necessary action as per law. It is further cautioning to the in general public have trying to create any manner of the disturbances by violating the Hon'ble Court orders illegally if entered it shall be prosecuted as per law under the contempt act. Hence this caution notice.

**K. BUCHI BABU,** Advocate
Flat No.205, 2nd Floor, Mehtab Arcade, Opp. Ganesh Temple, Tarnaka, Secunderabad-500 017
Cell No.9246373807

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-336370-All

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 9182 777 571
9182 777 189

## రావుల రమేశ్‌కు శుభాకాంక్షల వెల్లువ



రమేశ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న పొన్నం అనిల్, నాయకులు

తిమ్మాపూర్, మే 16: భారత రాష్ట్ర సమితి మండలాధ్యక్షుడు, నుస్తులాపూర్ మాజీ సర్పంచ్ రావుల రమేశ్ జన్మదిన వేడుకలు మండల వ్యాప్తంగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని పలువురు ప్రముఖులు ఆయన నివాసానికి వచ్చి పుష్పగుచ్ఛం అందజేసి కేకు కోసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, రాష్ట్ర నాయకుడు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, మండల, గ్రామ బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆర్టీసీలో ప్రయాణం సురక్షితం

తెలంగాణచౌక్, మే 16: ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితమని ఆర్టీసీ కరీంనగర్ జోనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సోలమన్, రీజియన్ మేనేజర్ బీ రాజు పేర్కొన్నారు. ఆర్టీసీ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే మర్యాద దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లాకేంద్రంలోని బస్టాండ్‌లో ప్రయాణికులకు గులాబీ పూలు అందించారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఆర్టీసీ అందించే వివిధ రకాల సేవలను తెలుసుకునేలా రూపొందించిన క్యూఆర్ కోడ్ కీ చైన్లను అందజేశారు. ప్రజా రవాణా సంస్థ ఆర్టీసీ ఎలాంటి లాభాపేక్ష లేకుండా ప్రజలకు సేవలందిస్తున్నదన్నారు. శిక్షణ పొందిన డ్రైవర్లతో బస్సులను నడిపిస్తూ ప్రపంచంలోనే ప్రమాదరహిత సంస్థగా అవార్డులను అందుకుంటున్న ఆర్టీసీని ప్రజలు ఆదరించాలని కోరారు. వివిధ రకాల స్కీమ్‌లను వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఆర్ఎం భూపతిరెడ్డి, డీఎంలు శ్రీనివాస్, విజయమాధురి, ఏటీఎం సురేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

## నేరచరితులు సత్ప్రవర్తనతో మెదలాలి

కరీంనగర్, మే 16 (నమస్తే తెలంగాణ)/కరీంనగర్ రూరల్, మే 16: వివిధ రకాల నేరాలకు పాల్పడి పోలీసు రికార్డుల్లో హిస్టరీ షీటర్లుగా కొనసాగుతున్న నేరచరితులు సత్ప్రవర్తనతో మెదలాలని కరీంనగర్ రూరల్ సీఐ ఏ నిరంజన్ రెడ్డి సూచించారు. శుక్రవారం కరీంనగర్ రూరల్ సర్కిల్ పరిధిలోని రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, ప్రవర్తన మారకుండా పాత పద్ధతులను అనుసరిస్తూ, నేరాల్లో భాగస్వాములైతే పీడీ యాక్ట్‌ల అమలు చేసి, జైల్లో మగ్గేలా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హిస్టరీ షీటర్లు సత్ప్రవర్తనతో మెదిలినట్లయితే వారి పేర్లను పోలీసు రికార్డుల నుంచి తొలగిస్తామన్నారు. రౌడీ షీటర్లపై నిరంతం నిఘా కొనసాగుతుందని చెప్పారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం రేయింబవళ్లు శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు తమ వంతు సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఐ లక్ష్మారెడ్డితో పాటు 25 మంది హిస్టరీ షీటర్లు పాల్గొన్నారు.

## రైతులు నాణ్యమైన విత్తనాలు వాడాలి

చిగురుమామిడి, మే 16: రైతులు పంటలకు నాణ్యమైన విత్తనాలు వాడాలని మానకొండూర్ వ్యవసాయ శాఖ ఏడీఏ శ్రీధర్ సూచించారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో డీలర్లతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నాణ్యమైన విత్తనాలు, పురుగుమందులు, గడ్డి మందులు, రసాయన ఎరువులు రైతులకు సరిపడేలా అందుబాటులో ఉంచాలన్నారు. కొనుగోలు చేసిన రైతులకు విధిగా రసీదు ఇవ్వాలన్నారు. కాలం చెల్లిన ఎరువులు, పురుగుమందులను విక్రయిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులు కచ్చితంగా లైసెన్స్ కలిగిన డీలర్ల వద్ద మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. తప్పనిసరిగా బిల్లులు తీసుకొని పంట కాలం పూర్తయ్యే వరకు భద్రపరచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజులనాయుడు, డీలర్లు పాల్గొన్నారు.

## పట్టణ సీఐ బాధ్యతల స్వీకరణ

జమ్మికుంట, మే16: జమ్మికుంట పట్టణ సీఐగా రామకృష్ణ ఇటీవల నియామకంకాగా, ఆయన శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన సీఐ వీ రవిని బదిలీ చేశారు. ఐజీ కార్యాలయం రిపోర్టు చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ఐజీ కార్యాలయంలో వేయిటింగ్‌లో ఉన్న రామకృష్ణను ఇక్కడికి బదిలీ చేశారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎస్ఐ శేఖర్‌రెడ్డి, అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిశారు. తర్వాత సీఐ మాట్లాడుతూ.. పోలీసులు ప్రజల కోసమే పనిచేస్తారని, శాంతిభద్రతలకు అన్ని వర్గాలు సహకరించాలని కోరారు.

## భారీ వర్షానికి కూలిన ఇల్లు

శంకరపట్నం, మే 16: మండలంలోని ధర్మారం గ్రామంలో భారీ వర్షానికి ఓ ఇల్లు కూలిన ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి గ్రామానికి చెందిన దేవునూరి సదయ్య అనే వ్యక్తి ఇల్లు తడిసి కూలింది. ఈదురు గాలులకు కిచెన్ షెడ్డు రేకులు విరిగిపోగా ఇల్లు కూలింది. తమను ప్రభుత్వం ఆదుకోవాలని సదయ్య విజ్ఞప్తి చేశారు.

# ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలి

- డెంగ్యూ అవగాహన ర్యాలీలో డీఎంహెచ్‌వో వెంకటరమణ



కొత్తపల్లిలో అవగాహన ర్యాలీని ప్రారంభిస్తున్న డీఎంహెచ్‌వో

కొత్తపల్లి/ హుజూరాబాద్ టౌన్/జమ్మికుంట/మానకొండూర్, మే 16: జాతీయ డెంగ్యూ దినం సందర్భంగా శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ ప్రోగ్రాం అధికారులతో కలిసి కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డెంగ్యూ అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దోమల నివారణకు ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలన్నారు. డెంగ్యూ లక్షణాలు కనిపిస్తే సరైన సమయంలో చికిత్స పొందాలన్నారు. కార్యక్రమంలో డీటీసీవో డాక్టర్ రవీందర్‌రెడ్డి, పీవోడీటీ డాక్టర్ ఉమాశ్రీరెడ్డి, డీఐవో డాక్టర్ సాజిదా, పీవోఎన్ సిడి డాక్టర్ విప్లవశ్రీ, పీవోఎంసీహెచ్ డాక్టర్ సనా జవేరియా, డీఎంవో డాక్టర్ శైలేంద్ర, డెమో రాజగోపాల్, డీపీవో స్వామి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నజియా, సబ్ యూనిట్ ఆఫీసర్ రామనాథం, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు. హుజూరాబాద్ పట్టణంలో వైద్యారోగ్య శాఖ, మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో హుజూరాబాద్ డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ చందు మాట్లాడుతూ, ఎప్పటికప్పుడు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దోమలు పుట్టకుండా, కుట్టకుండా జాగ్రత్త వహించడం వల్ల డెంగ్యూ వ్యాధిని నివారించవచ్చని చెప్పారు. కార్యక్రమంలో హుజూరాబాద్ మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య, ఆర్ఎంవో డాక్టర్ సుధాకర్ రావు, డాక్టర్ మధు, మున్సిపల్ మేనేజర్ భూపాల్ రెడ్డి, డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు. జమ్మికుంట పట్టణంలో వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ రాజేశ్.. డెంగ్యూ కారణాలు, తదితర అంశాలను వివరించారు. కార్యక్రమంలో డాక్టర్లు ఫర్హానుద్దీన్, సంధ్యారాణి, కార్తీక్, సంధ్య, చందన, హిమబిందు, విజయ్‌కుమార్, హెచ్ఈ మోహన్‌రెడ్డి, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. అలాగే మానకొండూర్ పీహెచ్‌సీ సిబ్బంది మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఇంటి చుట్టు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమల నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ సల్మాన్, సీహెచ్‌వో రాజూనాయక్, సూపర్‌వైజర్స్ సరోజ, జుబేర్, సిబ్బంది పాల్గొన్నారు.

## దహన సంస్కారాల బిల్లు చెల్లించాలి

తెలంగాణచౌక్, మే 16: దహన సంస్కారాల బిల్లు ఇవ్వకుండా మున్సిపల్ అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ ఆరోపించారు. నగరంలోని కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో మున్సిపల్ పాలకవర్గం రూపాయికి అంతిమ యాత్ర పథకం తీసుకురాగా, అంతిమ యాత్ర నిర్వహణకు దళిత సామాజిక వర్గానికి చెందిన వారు మున్సిపల్ నుంచి కాంట్రాక్ట్ పొందారని తెలిపారు. ప్రతి దహన సంస్కారానికి రూ.8వేలు చెల్లించేలా ఒప్పందం ఉందన్నారు. కానీ రెండు సంవత్సరాలుగా కాంట్రాక్టర్‌కు బిల్లు చెల్లించపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఇప్పటి వరకు రూ.60 లక్షల బిల్లు రావాల్సి ఉండగా, అధికారులు మంజూరు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. బిల్లు చెల్లించాలని ఎన్నోసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. ఇతర పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు మంజూరు చేసిన అధికారులు.. అంతిమయాత్ర పథకం బిల్లును మాత్రం ఎందుకు పెండింగ్‌లో ఉంచుతున్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దళితుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారుల వైఖరిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు.

## సామాజిక వివాహాలను ప్రోత్సహించాలి



చిగురుమామిడిలో సామాజిక వివాహం చేసుకున్న జంట

చిగురుమామిడి, మే 16: సామాజిక వివాహాలను ప్రోత్సహించాలని జంబుద్వీప జన జాగృతి సాంస్కృతిక విభాగం బాధ్యుడు సంపతి రమేశ్ అన్నారు. మండల కేంద్రంలో జంబుద్వీప జన జాగృతి సంఘం ఆధ్వర్యంలో బెజ్జంకి సీమా– కన్నం చందు మహారాజు సామాజిక వివాహం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సామాజిక వివాహాల్లో భాగంగా గౌతమ బుద్ధుడు, మహాత్మా జ్యోతిరావుపూలే, బాబాసాహెబ్ అంబేద్కర్ మహనీయుల సాక్షిగా వధూవరులను ఒకటి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా బాధ్యులు జంగం అంజన్ బాబు, రామస్వామి, వధూవరుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో పర్యటించండి

- భూసమస్యలను పరిష్కరించాలి
- రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- ఉమ్మడి జిల్లా కలెక్టర్లతో సమీక్ష



ఉమ్మడి జిల్లా కలెక్టర్లతో మాట్లాడుతున్న రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

జగిత్యాల, మే 16: కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ఎప్పటికప్పుడు భూ సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. రెవెన్యూ సదస్సుల్లో ప్రజల నుంచి వచ్చిన భూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. జగిత్యాల కలెక్టరేట్‌లో పైలెట్ మండలాల్లో భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సుల నిర్వహణ తీరుతెన్నులు, భూ సమస్యల పరిష్కారం, ఆయా జిల్లాల్లో ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై శుక్రవారం రాత్రి ఆయన ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని కలెక్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కాగా, ఈ సమావేశానికి విప్‌లు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఆయా జిల్లాల్లో పైలెట్ మండలాల్లో రెవెన్యూ సదస్సుల నిర్వహణ తీరును అడిగి తెలుసుకున్నారు. ఉమ్మడి జిల్లా కలెక్టర్లు సమన్వయంతో పనిచేస్తూ భూ సమస్యలను పరిష్కరించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న భూసమస్యల పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలో మంత్రి కలెక్టర్లకు సూచనలు, సలహాలు అందజేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే రెవెన్యూ అధికారులపై కఠినంగా వ్యవహరించాలని సూచించారు. అలాగే, కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా చేపట్టాలని ఆదేశించారు. అంతకు ముందు కలెక్టరేట్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం కలెక్టర్ బీ సత్యప్రసాద్, రెవెన్యూ ఉద్యోగుల సంఘం నాయకులు మంత్రికి పుష్పగుచ్ఛం అందించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా కలెక్టర్లు పమేలా సత్పతి, బీ సత్యప్రసాద్, సందీప్ కుమార్ ఝా, కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తు చేసుకోవాలి



సైదాపూర్‌లో ప్రజలతో మాట్లాడుతున్న కలెక్టర్

సైదాపూర్, మే 16: భూ భారతి పైలట్ ప్రాజెక్టులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల్లో రైతులు తమ సమస్యలపై దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. శుక్రవారం మండలంలోని వెన్నంపల్లి, సైదాపూర్ గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడారు. అధికారులతో మాట్లాడుతూ, దరఖాస్తులను వెంటవెంటనే పరిష్కరించేలా చూడాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్‌లు శ్రీనివాస్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక, కర్షకుల సమస్యలపై నిరంతర పోరాటం



మండల కేంద్రంలో సమావేశంలో మాట్లాడుతున్న మర్రి వెంకటస్వామి

శంకరపట్నం, మే 16: కార్మిక, కర్షకుల సమస్యలపై సీపీఐ నిరంతర పోరాటం చేస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన 5వ మహాసభలకు ఆయన హాజరై మాట్లాడారు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్రాల పాలకుల విధానాలతో ఇప్పటికీ సరైన కూడూ, గూడు, ఉపాధి అందని ద్రాక్షగానే మిగిలాయని దుయ్యబట్టారు. నాయకులు ప్రజల బాగోగులను విస్మరిస్తున్నారని విమర్శించారు. అవినీతిరహిత సమాజం కోసం అందరూ గొంతెత్తాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి పిట్టల సమ్మయ్య, సహాయ కార్యదర్శి కన్నం సదానందం, కోశాధికారి ఎండీ బహదుల్లా తదితరులు పాల్గొన్నారు.

## దుక్కి దున్నకుండా పంటల సాగుపై అవగాహన

జమ్మికుంట, మే16: పట్టణంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో నాబార్డు, కేవీకే ఆధ్వర్యంలో 'దుక్కి దున్నకుండా పంటల సాగు– సగుణ పునరుత్పాదక' పై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంకు డీడీ జయప్రకాశ్, జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమశాఖాధికారి శ్రీనివాస్‌రావు హాజరై మాట్లాడుతూ.. నాబార్డు ఆర్థిక సహకారంతో జిల్లాలోని 3 మండలాలు.. 16 గ్రామాల్లోని 25మంది రైతులతో ఒక్కొక్కరి చొప్పున 25కరాల్లో వ్యవసాయ క్షేత్రంలో దుక్కి దున్నకుండా పంటల సాగుపై ప్రయోగాత్మకంగా పరిశీలన చేసినట్లు తెలిపారు. వ్యవసాయంలో ఇటువంటి నూతన సాంకేతిక పద్ధతులకు నాబార్డు ఆర్థికంగా ముందుంటుందని, ప్రోత్సహిస్తుందని చెప్పారు. నేలను కాపాడుకోవాలని, నేల ఆరోగ్యంగా ఉంటేనే పంటల దిగుబడి సాధ్యమన్నారు. రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించాలని, సేంద్రియ సాగు దిశగా రైతులు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో లీడ్ మేనేజర్ ఆంజనేయులు, కేవీకే ప్రధాన శాస్త్రవేత్త వెంకటేశ్వర్‌రావు, హుజూరాబాద్ ఏడీఏ, వ్యవసాయ, అనుబంధ రంగాల అధికారులు, రైతు ఉత్పత్తిదారుల సంఘాల సభ్యులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు ఆరోగ్య సంరక్షణ కార్డుల పంపిణీ

హుజూరాబాద్ టౌన్, మే 16: హుజూరాబాద్ మున్సిపాలిటీలో విధులు నిర్వర్తిస్తున్న పారిశుధ్య కార్మికులకు శుక్రవారం ఆరోగ్య శాఖ అధికారులు ఆరోగ్య సంరక్షణ కార్డులను పంపిణీ చేశారు. పారిశుధ్య కార్మికులు ఆరోగ్యంగా ఉండాలని, అనారోగ్య లక్షణాలను వాడే మందుల సమాచారాన్ని తెలియజేస్తూ రూపొందించిన కార్డులను పట్టణంలోని ప్రభుత్వ ఏరియా దవాఖానలో అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య మాట్లాడుతూ.. ఈ కార్డు కార్మికులకు ఎంతగానో ఉపయోగపడుతుందని, ప్రతి కార్మికుడు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ చందు, ఆర్ఎంవో సుధాకర్ రావు, ఏరియా దవాఖాన డాక్టర్లు ప్రసాద్, రమేశ్, జరీనా, మున్సిపల్ మేనేజర్ భూపాల్ రెడ్డి, మున్సిపల్ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు ఢీ..వృద్ధురాలికి తీవ్ర గాయాలు

హుజూరాబాద్ టౌన్, మే 16: హుజూరాబాద్ మున్సిపల్ పరిధి బోర్నపల్లిలో శుక్రవారం ఆర్టీసీ బస్సు ఢీకొన్న ప్రమాదంలో గ్రామానికి చెందిన వీ రాజమ్మ (75)కు తీవ్ర గాయాలయ్యాయని గ్రామస్తులు తెలిపారు. వారి కథనం ప్రకారం.. బోర్నపల్లి గ్రామంలో రాజమ్మ రోడ్డు దాటుతుండగా, హుజూరాబాద్ నుంచి సైదాపూర్ వెళ్లే ఆర్టీసీ బస్సు ఢీకొన్నది. రాజమ్మను చికిత్స కోసం మొదట హుజూరాబాద్ ఏరియా దవాఖానకు, మెరుగైన వైద్యం కోసం అక్కడి నుంచి వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించారు.

## అన్నదానం

విద్యానగర్, మే 16: శ్రీ విజయ్ చిట్ ఫండ్ కరీంనగర్ ప్రైవేట్ లిమిటెడ్ 15 సంవత్సరాలు పూర్తి చేసుకుని 16వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాంరెడ్డి, సమ్మయ్యగౌడ్, ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, అఖిల్‌గౌడ్ పాల్గొన్నారు. చిట్‌ఫండ్ అసోసియేషన్ అధ్యక్షుడు పి. శ్రీనివాస్, సత్యనారాయణరావు, రంజిత్‌కుమార్‌లు చిట్‌ఫండ్ డైరెక్టర్‌ను సన్మానించారు.